# కవితా సత్యదర్పణం



ఆమోరి సత్యవతీదేవి

కవితావలోకనం

*వాగ్దేవి మెడలో అమరాల్సివున్న పూదండలో*
*ఏ పూవు ఎక్కడ కూర్చినా*
*ఆ అమరిక అంతటి విలువైనదే... అందమైనదే... అర్థవంతమైనదే...*
*అనే భావనతో ఇందులోని రచనలు ఈ వరుసలో ఇలా...*


కవితా సత్యదర్పణం ............................ 5
**డా. తిరుమల శ్రీనివాసాచార్య**

సత్యవతీదేవి కవిత్వం .......................... 8
**శ్రీ తల్లావఝ్ఝల పతంజలిశాస్త్రి**

ఆదూరి సత్యవతీదేవి గీతాలు ............ 17
**డా॥ వెలువోలు నాగరాజ్యలక్ష్మి**

సంగీత సాహిత్య విదుషీమణి ........... 24
**డా॥ రాధేయ**

ఒక అనాది గాయకురాలు ................ 32
**శ్రీ మునిపల్లె రాజు**

జీవన బృందావన గీతాలు ............... **33**
**శ్రీ మునిపల్లె రాజు**

పాటలాధర రాగభావాలు .................. 35
**ఆచార్య కోలవెన్నుమలయవాసిని**

ఆదూరి సత్యవతీదేవి కవిత్వం ........... 42
**డా॥ వెలమకన్ని సీతాలక్ష్మి**

ఆదూరి సత్యవతీదేవి కవితామాధురి .. 56
**డా॥ ఆర్.ఎ. నాయక్**

అనుభూతి స్పందనాక్షరాలు
సత్యవతీదేవిగారి కవిత్వం .................. 63
**ప్రొ॥ అయ్యగారి సీతారత్నం**

ఆదూరి సత్యవతీదేవి సాహిత్యకృషికి
నివాళి ............................................ 68
**డా॥ చేకూరి రామారావు**


.............. **అనుబంధం** ..............


1. పర్యావరణ ప్రాణసూక్తం - ఆదూరి సత్యవతీదేవి ఆత్మరాగం ❀ రామతీర్థ. 77
2. వెన్నెలమొగ్గలు (సమగ్రకవితా సంపుటి) ❀ ఆంధ్రజ్యోతి .......................... 81
3. మహా ఎలిజీ (వెన్నెల పారిజాతాలు) ❀ భరాగో .................................. 82
4. Vennela Parijaatalu ❀ Ramatheertha .......................................... 83
5. Review of Aatmaragam ❀ N.S. Murthy ....................................... 85
6. Tributes to a River of poetry ❀ Ramatheertha ................................ 87

# సత్యవతీదేవి కవిత్వం

❁ తల్లావఝ్ఝల పతంజలిశాస్త్రి

నేను సాహిత్య విమర్శకుణ్ని కాదు. నేను కథారచయితని. కానీ గాఢమైన కావ్యవాతావరణంలో పెరిగాను. అందుచేత మొదటినుంచీ కవిత్వం నాకు ప్రాణప్రదం. చాలామంది వచన రచయితలకు కవిత్వమంటే ఇష్టం. కవిత్వాన్ని ఇష్టపడ్డం సులభం. కారణం అన్ని సాహిత్య ప్రక్రియలకంటే కవిత్వం ఆత్మీయమైంది. ఆత్మాశ్రయమైనది. చెరబండరాజు కవిత్వమైనా ఇస్మాయిల్ కవిత్వమైనా ముందు మనచుట్టూ ఒక ఏకాంత ఆవరణాన్ని రచిస్తుంది. ఇలియట్ వాక్యం చాలా ప్రసిద్ధం. ఆయనంటాడు - 'మంచికవిత్వం అర్థం కావడానికి ముందు అనుభూతం అవుతుంది'. తీవ్రమైన విప్లవకాంక్షతో రచించిన కవిత్వం కూడా వ్యక్తినుద్దేశించి వ్యక్తి రాస్తున్నదే. సమూహంకోసం ఏ కవీ రాయడు. సమూహం గురించి రాస్తాడు. ప్రత్యక్షంగా సమూహాన్ని ఉద్దేశించి రచించేది నాటకం ఒక్కటే. ఎందుకంటే ప్రేక్షకులకు రచనకు మధ్య ఖాళీ ఉండదు. కవిత్వం చదివేటప్పుడు కూడా నీకూ కవికీ మధ్య అంతరం ఉండదు. అట్లా నీకు అనిపించినప్పుడు మంచి కవిత్వాన్ని చదువుకుంటున్నావని అర్థం. సాంత్వనం, క్షాళనం కలిగించినా ఆగ్రహ విస్ఫోటం కలిగించినా నువ్వు వ్యక్తిగా అనుభవించి, అటువంటి అనుభూతిలో ప్రపంచాన్ని చూస్తావు. అయితే ఇందులో కొంచెం తేడా ఉంటుంది. అంటే వస్తువును బట్టి నువ్వు ప్రపంచాన్ని 'చూడ్డమో' లేదా ఒక మెట్టుపైనుంచి ప్రపంచం నీకు అనుభూతం కావడమో జరుగుతుంది. ప్రాచీన భారతీయులిందుకే కవి అంటే దర్శించ గలిగేవాడని అర్థం చెప్పేరు. ఈ దర్శనం గొప్పది. దర్శనం అంటే చూడ్డంకాదు. గొప్ప సంగీతం కేవలం వినడానికి సంబంధించినది ఎట్లా కాదో దర్శనం కూడా కేవలం చూడ్డం కాదు. ఈ దర్శనంలో రెండు స్థాయిలుంటాయి. ఒకటి ముందు భౌతికమైన దృష్టి. అనంతర స్థాయి మమేకం కావడం. దర్శనం తాలూకు తాత్త్వికత ఇది. ఇటువంటి దృష్టికి కాలదోషం పట్టిందని భావించినా మౌలికంగా ఏ ధోరణికి చెందిన కవిత్వమైనా ఇదే చేస్తుంది. జీవితాన్ని సామాజికమైన అత్యవస్థనుంచి వేరు చేసి అవ్యవస్థకు ఫలితమైన దుఃఖవిషాదాలను అనుభూతం చేసుకోవడం, తద్వారా ఒక ప్రత్యేకమైన ప్రాపంచిక దృక్పథం ఏర్పడ్డం.

# ఆదూరి సత్యవతీదేవి గీతాలు
# మధురభక్తి భావతరంగాలు

❁ 'సారస్వత కళానిధి' **డా॥ వెలువోలు నాగరాజ్యలక్ష్మి**

ఆంధ్రసాహిత్యంలో భక్తికవిత్వానికి అమిత ప్రాచుర్యం ఉంది. సమాజంలో అన్ని వర్గాలవారిని ఆకర్షించటమేకాక అది ఒక దివ్యమైన అనుభూతిని అందిస్తుంది. భారతీయ వాఙ్మయంలో భక్తి నవరసాలతో పాటు ఒక రసంగా సుప్రతిష్ఠతమైనది. సంస్కృతాలంకారికుడు రూపగోస్వామి భక్తిని ప్రధానరసంగా సిద్ధాంతీకరించాడు. తన 'భక్తిరసామృత సింధువు'లో మధురభక్తి అన్నిటికంటె ఉత్తమమైనదని పేర్కొన్నాడు.

''సాత్వస్మిన్ పరమప్రేమరూపా'' అని నారదభక్తి సూత్రాలలో భక్తి నిర్వచింపబడింది. స్త్రీ పురుషుల పరస్పరానురాగం కేవలం లౌకిక ప్రేమయే. భగవంతుని పట్ల ఉండే ప్రేమ దీనికి భిన్నం. ఇది అహంకార రహితం, అవ్యాజం. విషయగంధదూరం. భగవంతుని చేరుకోవటానికి భక్తుడు చేసే ప్రయత్నమే సాధన. ఇది అనేకరూపాలలో ఉంటుంది. దాస్యభక్తి, సఖ్యభక్తి, వాత్సల్య భక్తి, మధురభక్తి మొదలైనవి దీని రూపాంతరాలు. రామాయణ, భాగవతాది గ్రంథాలలో ఈ భేదాలన్నిటికి ఉదాహరణమూర్తులున్నారు.

భారతీయ సాహిత్యంలో మధురభక్తిశాఖ పూచి, కాచి, ఫలించింది. భాగవతం, శ్రీకృష్ణ కర్ణామృతం, గీతగోవిందం సంస్కృతంలో మధురభక్తి శాఖలో వెలసిన సుధాకళికలు. ''వాసుదేవః పుమానేకః నార్యశ్చ సకలం జగత్'' అనీ, గోవింద ఏవ పురుషో బ్రహ్మాద్యాఃస్త్రియ ఏవచ'' అనీ ప్రాచీనులు వర్ణించారు. ''పుంసాం మోహనరూపాయ'' అని శ్రీరామచంద్రుని సౌందర్యం పురుషులకు సహితం మోహం పుట్టించేదిగా ఉందని కీర్తింపబడింది. ఇది కేవలం లౌకికమైన మోహం కాదు. జీవాత్మ పరమాత్మల వియోగ, సంయోగాలకు సంకేతం. జీవుడు తాను పరమాత్మలో లయం చెందాలనుకోవటం దీని ముఖ్యోద్దేశం. సర్వాత్మ సమర్పణం దీని స్వభావం. గోపికాకృష్ణులు జీవాత్మ పరమాత్మల మధురభక్తికి పర్యాయ పదాలుగా పేర్కొనదగినవారు. రవీంద్రుని ''భానుసింహపదావళి'లో, మీరాబాయి పదావళిలోనూ,

# సంగీత సాహిత్య విదుషీమణి
# ఆదూరి సత్యవతీదేవి !!

❁ డాక్టర్ రాధేయ

కవిత్వం ప్రశాంత సరస్సులో అలలమందహాసం

సాగర సంగమంలో కెరటాల వీరవిహారం! వస్తురూపవైవిధ్యం, దృశ్యరూప సమ్మేళనం, హృద్యమైన వ్యక్తీకరణ. భావగాఢతకీ, భాషాసారళ్యానికీ కొనసాగిన ఆలోచనా ధార కవిత్వం.

శబ్దార్థ సౌందర్యంతో ఆత్మ ప్రక్షాళన గావించే కవిత్వం కొందరికే సొంతం. కవిత్వానికి సంగీతం తోడైతే ఒక జలపాతంకింద స్నానం చేస్తున్నట్లుగా అనుభూతి. ఒక కొత్తకాంతిలో ఓలలాడిన జ్ఞాపకం. కవిత్వంలో సంగీతాన్ని మేళవించి, సంగీతంలో కవిత్వాన్ని లయించి, ఆకుపచ్చని మైదానంలో ఆహ్లాదంగా నడుస్తున్నట్లనిపిస్తుంది. విశ్లేషణకు వీలుకాని అనుభవైక వేద్యమైన అంతరాంతరాల్ని స్పృశించేశక్తి సంగీత సాహిత్యాలకుంది.

ఈ నేపథ్యంలోంచి, ప్రవాహధారలోంచి మరువలేని, మరపురాని, మనోహర కవయిత్రి శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి గారు. వీరి జన్మస్థానం గుంటూరు, వివాహానంతరం 'విశాఖ'లో స్థిరపడ్డారు. తనదైనశైలిలో 13వ ఏటనే కలంపట్టిన భావుకురాలు. 300 పైగా లలిత, భక్తి, దేశభక్తి, బాలల గీతాలు రచించారు. ఆకాశవాణిలో స్వరార్చన గావించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలిగా గీతం, కవిత, కథ, వ్యాసం, రేడియో నాటిక, సంగీత రూపకం, పుస్తక సమీక్ష, చిత్ర సమీక్ష, పీఠికలు వంటి విభిన్న ప్రక్రియల్లో రచనలు సాగించిన రచయిత్రి సత్యవతీ దేవిగారు.

వెన్నెల్లో వేణుగానం (1988), రెక్కముడవని రాగం (1992) జలపాత గీతం (1997) వేయిరంగుల వెలుగురాగం (2006) మొదలైన కవితా సంపుటాలను రచించగా, 'రెక్కముడవని రాగం' సంపుటి "పంఖ్‌న మోడ్‌నేవాలా రాగ్" పేరుతో

# 'పాట'లాధర రాగభావాలు...

❖ ఆచార్య కోలవెన్ను మలయవాసిని

వైకుంఠవాసుని దర్శనం కోసం వెళ్లిన ఋషులు

**నారాయణా! అని పిలువ నెమళ్లు పలికె**
**శ్రీహరీ! అని పిలువ చిలుకలు పలికె**
**గోవిందా! అని పిలువ కోకిలలు పలికె**
**అచ్యుతా! అని పిలువ హంసల్లు పలికె**
**పరమాత్మా! అని పిలువ పావురాలు పలికె**

అని స్త్రీల పాటల్లో ద్వాదశి మాహాత్మ్యంలో ఉంది.

శ్రీమతి కవయిత్రి ఆదూరి సత్యవతీదేవి గారి ఈ పాటల తోటలో ప్రవేశిస్తే...

కోయిలపాటలూ, వెన్నెల్లో వేణుగానాలు, రామచిలుకల రవళులు, మోహనరాగాలు, రాగ తరంగాలు, పాపాయి నవ్వులు, పావురాల కువకువలు, గువ్వల గుసగుసలు, తెలుగు పాటలు, సెలయేటి పాటలు, విశ్వసంగీతాలు - వినవస్తాయి మధురాతి మధురంగా -

'పాట నాపుట్టుక' అంటూ పాటగా పుట్టిపెరిగినట్లు స్వయంగా ప్రకటించుకుని పాటే ప్రాణంగా జీవితం సాగించిన ఈ కవయిత్రి కోయిలగొంతే నాపాట, ఒక పాటకు మేఘమైతిని, పాటలే మాపాలిట... పాటసిరులు, సంక్రాంతి పాట, పాటలుంటే చాలు, పాడరాదా పాట, కలలోని పాట, పాటకు ఎల్లలు లేవు, పాట పూజ, తెలుగు పాటలు, సంప్రదాయపుపాట అంటూ పాటను శిఖరాయమాన శీర్షికగా చేసి రచనలు చేసారు. అంతేకాదు -

గేయం, గానము, ఆలాపన, రాగము, సంగీతము, సామము పూర్వోత్తర పదాలుగా - కమ్మనైన స్వరాలు, రసాలగానం, ఎవ్వరిదీ మోహనరాగం, మురళీరాగం, అనుభూతిగేయం, ఆలాపన, ఎదలోని పదధ్వని, గానమే ప్రాణం, విశ్వ సంగీతం, సామమే మురళి వంటి గేయాల్ని ఒక్కవేణువు లో పలికించిన నేర్పరి సత్యవతీ దేవి

# ఆదూరి సత్యవతీదేవి కవిత్వం

❁ డా॥ వెలమకన్ని సీతాలక్ష్మి

ఆధునిక సాహిత్యంలో అంతర్ముఖత్వాన్ని ప్రధాన లక్షణంగా కల్గిన భావకవిత్వం ఎందరినో ఆకర్షించింది. గానయోగ్యత కల్గిన ఆత్మాశ్రయమైన భావకవితే లలిత గీతమని స్థూలంగా భావించవచ్చు. సంగీత సాహిత్యాలు సమతూకంలో ఉన్నప్పుడే ఆ గీతం విశిష్ట ప్రాచుర్యాన్ని పొందుతుంది.

విభిన్న సాహిత్య ప్రక్రియలలో విశిష్టంగా కృషిచేసి ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక సుస్థిర స్థానాన్ని సముపార్జించుకున్న ప్రసిద్ధ కవయిత్రి శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి గారి కవితా ప్రస్థానం ప్రశంసావహం. భావకవిత్వపు పలుశాఖల్ని అలవోకగా అందుకున్న అపురూప రచయిత్రి ఆమె. సత్యవతీదేవిగారు తన రచనల్లో స్వీకరించిన 'వస్తు' రూపాన్ని గమనిస్తే 'నిజమేకదా! ఇలాంటి వస్తువులాధారంగా ఇంత చక్కని కవిత వ్రాయవచ్చునా!' అని విస్మయపడే సందర్భాలనెన్నెన్నో చూస్తాం. లబ్ధ ప్రతిష్ఠురాలైన శ్రీమతి సత్యవతీదేవిగారి అంతర్ముఖత్వాన్ని ఆవిష్కరించే కవితాపుష్పపరీమళాలు తెలుగు సాహితీ నందనోద్యానంలో శాశ్వతంగా తమ ఉనికిని నిలబెట్టుకున్నాయి. ప్రకృతిలోని ప్రతి వస్తువు, ప్రతి సన్నివేశము, ప్రతి భావన, ప్రతి రాగము ఆమెను స్పందింపజేసాయి. కవితా వస్తువులయ్యాయి. ప్రకృతి ఆరాధనతో ఆమె కవయిత్రి అయ్యారు. ప్రకృతిగీతాలు, లలితగీతాలు, ఆధ్యాత్మిక గీతాలు ముఖ్యంగా కృష్ణతరంగాలు, వచన కవిత్వం... ఇలా ఆమె కవితాప్రస్థానంలోని పరిణామ క్రమాన్ని స్థూలంగా వింగడించే చిన్న ప్రయత్నమే ఇది.

"ఉత్తమమైన ఆత్మపరమైన కవిత్వంలో ఉన్న లావణ్యం మరెక్కడా ఉండదు" అన్న దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి, ఏకలవ్య శిష్యురాలైన శ్రీమతి ఆదూరి సత్యవతీ దేవిగారు ఆ గురుమార్గాన్ని పరిపూర్ణంగా అందిపుచ్చుకున్నారు.

వెన్నెల్లో వేణుగానంలా, జలపాత గీతంలా మొదలైన సత్యవతీదేవిగారి కవితా స్రవంతి వందలాది ఆధ్యాత్మిక, భక్తిగీతాల సమాహారమైన అంతరగాంధరంలా ప్రవహించి రెక్కముడవని రాగమై, వెన్నెల పారిజాతమై, వేయిరంగుల వెలుగై ముందుకు సాగి వెన్నెల మొగ్గలా సాగరసంగమాన్ని పొందింది.

ఆదూరి సత్యవతీదేవిగారి కవితా ప్రస్థానంలో వచన కవిత్వం విశేషవిషయాలంకృతం. ఆమె వ్యక్తిత్వ వికాసంలోని క్రమపరిణతి మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kavita+Satya+Darpanam**

* * *